మున్నేరు వరద బాధితులకు రూ.లక్ష సాయం

మంత్రి తుమ్మలకు చెక్కును అందజేస్తున్న జానకీరామ్

రఘునాథపాలెం, సెప్టెంబర్ 26: ఖమ్మం మున్నేరు వరద బాధితులకు ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుత్తా జానకిరామ్ రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. తన సహాయాన్ని గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్‌కు అందజేశారు.

రాష్ట్ర ఖోఖో సబ్‌జూనియర్ జట్టు కోచ్‌గా శ్రీదేవి

పోటీల్లో పాల్గొనేందుకు జార్ఖండ్ వెళ్తున్న కోచ్ శ్రీదేవి, క్రీడాకారులు

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 26: సత్తుపల్లి బాలికల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చీకటి శ్రీదేవి తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ ఖోఖో జట్టుకు వ్యాయామ దర్శకురాలిగా ఎంపికయ్యారు. జాతీయ సబ్‌జూనియర్ ఖోఖో జట్టు ఎంపిక కోసం జార్ఖండ్ రాష్ట్రంలోని సిండేగా జిల్లాలో అల్బర్ట్‌ఎక్క స్టేడియంలో ఈ నెల 28 నుంచి జరిగే 34వ జాతీయ సబ్‌జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు కల్లూరు స్టేడియం నుంచి గురువారం బయల్దేరి వెళ్లారు. రాష్ట్రం నుంచి 18 మంది బాలురు, 18 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని చీకటి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, పలువురు రాజకీయ నాయకులు, క్రీడాకారులు శ్రీదేవిని అభినందించారు. రాష్ట్రం నుంచి అత్యంత మంది క్రీడాకారులు జాతీయ జట్టుకు ఎంపికకావాలని ఆకాంక్షించారు.

జిల్లా స్థాయి పోటీలకు దెందుకూరు విద్యార్థులు

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మధిర రూరల్, సెప్టెంబర్ 26: ఇటీవల జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు మండలంలోని దెందుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం ముప్వా వెంకటేశ్వరరావు తెలిపారు. వాలీబాల్ సీనియర్స్ విభాగంలో దినేష్ భూమిక, పూజిత, భార్గవి, రేష్మ, వాలీబాల్ జూనియర్స్ విభాగంలో ఉమారాణి, జోత్స్న, లక్ష్మీప్రణీత ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తోటి విద్యార్థులు అభినందించారు.

జేవీఆర్ కళాశాలలో ఎన్‌సీసీ ప్రవేశాలు

విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న సంజయ్‌కుమార్‌భద్ర

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 26: స్థానిక జేవీఆర్ ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం ఎన్‌సీసీ ప్రవేశాలను కల్పించారు. తెలంగాణ 11వ బెటాలియన్ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్ సంజయ్‌కుమార్‌భద్ర ఆధ్వర్యంలో జేవీఆర్ కళాశాల విద్యార్థులతో పాటు, దమ్మపేట ట్రైబల్ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులకు నియామకాలను సంబంధించిన పోటీ పరీక్షలు నిర్వహించి 50 మంది విద్యార్థులకు ఎన్‌సీసీలో ప్రవేశాలు కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి, ఎన్‌సీసీ అడ్మిన్ ఆఫీసర్ నవీన్‌యాదవ్, లలిత్‌సింగ్, కళాశాల ఎన్‌సీసీ కేర్ టేకర్ కే రవికుమార్, ఎన్‌సీసీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 26: మహిళ రక్షణ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, అప్పుడే మహిళా హక్కులు పరిరక్షించబడతాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. గురువారం మండలంలోని సిద్ధారం గ్రామంలో ఆంగోతు చిట్టెమ్మ, బొప్పన లక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల ఐద్వా మహాసభలో ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు చేస్తున్నాయని చెబుతున్నప్పటికీ ఈ చట్టాల అమలు నిష్పక్షపాతంగా ఆ వ్యవస్థలతో పనిచేయించినప్పుడే పకడ్బందీగా జరుగుతాయని తెలిపారు. తొలుత మహాసభ ప్రాంగణంలో ఐద్వా పతాకాన్ని రేసు లక్ష్మి ఎగురవేశారు. అనంతరం ఐద్వా మండల నూతన కమిటీను ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా యలగం పార్వతి, జాజిరి జ్యోతితో పాటు మరో 13 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జారి శ్రీనివాస్, మండల కార్యదర్శి నాగమణి, మారేశ్వరి, నాగేంద్ర, బండి సత్యావతి, వాసం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

Karnataka Bank Ltd.
Your family Bank Across India

-: ఖమ్మం బ్రాంచ్ :-
డోర్ నెం.11-4-3/1/1, గ్రౌండ్‌ఫ్లోర్, నెహ్రూనగర్, మెయిన్ రోడ్, ఖమ్మం - 507002, తెలంగాణ రాష్ట్రము.

సేఫ్ డిపాజిట్ లాకర్ అద్దెదారులకు నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, క్రింది ఫార్మాట్‌లో తెలిపిన పేర్లతో గల లాకర్ నెంబర్లకు సంబంధించిన సేఫ్ డిపాజిట్ లాకర్ అద్దెదారులు కొన్ని సంవత్సరములుగా వారి సేఫ్ డిపాజిట్ లాకర్ల వార్షిక అద్దె చార్జీలు చెల్లించుటలో విఫలమై పలుమార్లు నోటీసులు మరియు రిమైండర్లు పంపినను గడిచిన మూడు సంవత్సరాల నుండి వారి సేఫ్ డిపాజిట్ లాకర్ ఆపరేట్ చేయలేదు. కావున ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 7 రోజులలోగా బ్యాంక్ బకాయిలు అయిన అద్దె చార్జీలు చెల్లించనిచో లీజు ఒప్పందంలోని నిబంధనలు అనుసరించి బ్యాంక్ వారు అద్దెదారుల బాధ్యతపై సేఫ్ డిపాజిట్ లాకర్లను బలవంతంగా తెరువబడును.

క్ర.సం.	లాకర్ నెంబర్	పేరు
1.	S1-32A	శ్రీ రమేష్ టి
2.	S1-49A	శ్రీ యాదయ్య ఎం.
3.	M1-230	శ్రీ సుధాకర్
4.	M1-50B	శ్రీ కొమరయ్య ముద్యం

తేది : 27.09.2024 బ్రాంచ్ మేనేజర్, కర్ణాటక బ్యాంక్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఖమ్మం: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఐలమ్మ చిత్రపం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్, బీసీ వెల్ఫేర్ అధికారిణి జ్యోతి

తిరుమలాయపాలెం: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వైద్య సిబ్బంది

చాకలి ఐలమ్మ జయంతి

వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని గురువారం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, రజక సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, వక్తలు మాట్లాడుతూ ఐలమ్మకు గౌరవ ప్రతిష్ఠలు కల్పించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌యేనని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తి కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రజక సంఘ నాయకులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

కూసుమంచి: మండల పరిషత్ కార్యాలయంలో..,

సత్తుపల్లి: బెటాలియన్‌లో అధికారులు

పెనుబల్లిలో తహసీల్దార్ గంటా ప్రతాప్

వేంసూరు: ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు,

వైరా టౌన్: నివాళి అర్పిస్తున్న దృశ్యం

కొణిజర్ల: ఎంపీడీవో కార్యాలయంలో..

మధిర: ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ కమలరాజు, ముదిగొండ: ఎంపీడీవో కార్యాలయంలో.., మధిరలో మున్సిపల్ చైర్‌పర్సన్..

ఎంబీఏ సెమిస్టర్ ఫలితాల్లో 'మిస్ట్' విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 26: ఎంబీఏ ద్వితీయ సంవత్సరం రెండోవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక మథర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. గడ్డం అపర్ణ 9.11, నునావత్ చెన్నమ్మ 8.88, పగడాల జయప్రకాశ్ 8.85, వారా కీర్తి 8.88, మార్త రమ్య 8.66, పోతుల మణి 8.66, శ్రీరాముల సంధ్యారాణి 8.66 జీపీఏ సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వీ.రామచంద్రరావు అభినందించారు.

నేడు ప్రజా వేదిక

కూసుమంచి,సెప్టెంబర్ 26: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పనుల్లో అభ్యంతరాలను తీసుకొని అవకతవకలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావేదికలో ముఖ్యఅతిథిగా ఏపీడీ సరిత పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు మంచినీటి సహాయకులకు శిక్షణ

కొణిజర్ల, సెప్టెంబర్ 26: కలెక్టర్ ఆదేశాల మేరకు కొణిజర్ల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీవో రాజేశ్వరి గురువారం తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో పైప్‌లైన్ల మరమ్మతులు, చేతిపంపు రిపేర్లు, పంచాయతీ మంచినీటి బోరు మోటర్లపై శిక్షణ, మంచినీటి ల్యాబ్ పరీక్షలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంచినీటి సహాయకులు తమ ఆధార్ కార్డులతో తప్పకుండా హాజరుకావాలని కోరారు.

చెరువుమాధారంలో ఇరువర్గాల మధ్య సఖ్యత

సోషల్‌మీడియాలో ఇటీవల పరస్పర విమర్శలు

రంగంలోకి దిగిన ఏసీపీ.. సమస్యకు ఫుల్‌స్టాప్

నేలకొండపల్లిలో చెరువుమాధారం వాసులతో మాట్లాడుతున్న ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్

కూసుమంచి (నేలకొండపల్లి), సెప్టెంబర్ 26: నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామంలో ఇటీవల నెలకొన్న వివాదం నేపథ్యంలో రెండు వర్గాల మధ్య గురువారం సఖ్యత కుదిరింది. ఆ గ్రామంలో ఇటీవలి గణేశ్ ఉత్సవాల్లో ఓ వర్గం బాధ్యులు ప్రసంగానిన మరో వర్గం వారు సీరియస్‌గా తీసుకొని వివాదాలకు దిగడం, సోషల్ మీడియా వేదికగా రెండు వర్గాలవారు పరస్పరం విమర్శించుకోవడం వంటి ఘటనల నేపథ్యంలో 15 రోజులుగా గ్రామంలోని పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉన్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఈ రెండు వర్గాల మధ్య వివాదానికి ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి చెక్ పెట్టారు. సీఐ సంజీవ్, ఎస్సై సంతోశ్‌తో కలికి గురువారం చెరువుమాధారానికి వెళ్లిన ఆయన.. ఇరు వర్గాల పెద్దలతోనూ, రెచ్చగొట్టేలా ప్రయత్నించిన వారితోనూ చర్చించారు. గ్రామంలో గతంలో ఎలాంటి ప్రశాంత వాతావరణంలో జీవించామో ఇకముందు కూడా అలాగే ఉంటామని రెండు వర్గాల వారి నుంచి హామీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలో ఇక ఎలాంటి సమస్యా రాదని అన్నారు.

అసలేం జరిగిందంటే..

గణేశ్ ఉత్సవాల్లో భాగంగా చెరువుమాధారంలో ఓ వర్గం ప్రసంగాలు చేశారు. ఆ ప్రసంగాలు తమకు ఇబ్బంది కలిగించేవిగా ఉన్నాయని, ఆ వర్గం వారు ఉద్దేశపూర్వకంగానే తమ పట్ల ఇలాంటి ప్రసంగాలు చేస్తున్నారని మరో వర్గం వారు మండిపడ్డారు. ఇకపై గ్రామంలో ఎవరైనా మరణిస్తే తదుపరి జరిగే పనులకు తాము వెళ్లబోమని నిర్ణయించుకున్నారు. ఇటీవల ఇద్దరు మరణించినా మొదటి వర్గం వారు రాలేదు. దీంతో ఆ వర్గం వారిని ఇక పిలవొద్దని రెండో వర్గం వారు నిర్ణయించుకున్నారు.ఈ విషయం కాస్తా చినికిచినికి గాలివానగా మారింది. దీంతో ఏసీపీ రంగంలోకి దిగి రెండు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చారు. దీంతో వివాదం సుఖాంతమైంది.

సమస్యలు పరిష్కరించాలని డైరెక్టర్‌కు వినతి

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 26: సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జేవీఆర్ సీహెచ్‌పీ, జేవీఆర్ డిస్పెన్సరీలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పీవీఎన్‌కాలనీలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని కొత్తగూడెం ఏరియా వైస్‌ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు యూనియన్ నాయకులు ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డికు గురువారం వినతిపత్రం అందజేశారు. సత్తుపల్లి నుంచి సుమారు 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, పలు సమస్యల పరిష్కారం కోసం జీఎం కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3500 మంది ఉద్యోగుల కుటుంబాలు, భూనిర్వాసితుల కుటుంబాల ఆరోగ్యం విషయమై జేవీఆర్ డిస్పెన్సరీను అన్ని వసతులతో ఏరియా హాస్పిటల్‌గా ఆధునికరించాలన్నారు. కాలనీ నుంచి ఉద్యోగులు డ్యూటీ వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన ఉన్న స్మశానవాటికకు ప్రహరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించి డైరెక్టర్ సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగప్రకాశ్, బాలాజీ, రామారావు, నాగేశ్వరరావు, నాయకులు అశ్వక్, ఆర్ శ్రీనాథ్, రామచందర్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో సుడి దోమ నివారణకు చర్యలు

కూసుమంచి, సెప్టెంబర్ 26: ఇటీవల కురిసిన వర్షాలు, ఎండల తీవ్రతతో మండలంలోని పలు గ్రామాల్లో వరిలో సుడిదోమ సోకిందని, దాని నివారణ కోసం రైతులు తక్షణ చర్యలు చేపట్టాలని లేనట్లయితే పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. గురువారం మండలంలోని పెరికసింగారంలో సుడి దోమ సోకిన వరి పోలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వాతావరణ అననుకూల పరస్థితుల వల్ల సుడి దోమ ఎక్కువగా వస్తుంది దాని ప్రభావాన్ని బట్టి నత్రజని వేయాలన్నారు. అంకురం నుంచి చిరు పోట్ట దశలో దోమ ఎక్కువగా కనిపిస్తే క్లోరోఫైరీఫాస్,ప్రొఫోనోఫాస్,సిథటిక్ పైరథ్రాయిడ్‌లను బయోమందులతో కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో రవితేజ, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌కు స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థి ఎంపిక

విశ్వకార్తీక్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్ కృష్ణ చైతన్య

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 26: నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలకు చెందిన విద్యార్థి విశ్వకార్తిక్ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. అక్టోబర్ 3, 4వ తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. మూడు బంగారు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని పెంచాడన్నారు. విశ్వకార్తిక్‌ను డైరెక్టర్ సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

సౌత్‌జోన్ గేమ్స్‌లో న్యూఇరా విద్యార్థుల సత్తా

విద్యార్థులతో డైరెక్టర్ భూమేశ్వరరావు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 26: నగరంలోని న్యూఇరా పాఠశాలకు చెందిన విద్యార్థులు సౌత్ జోన్ గేమ్స్‌లో సత్తా చాటారని డైరెక్టర్ డాక్టర్ పీ భూమేశ్వరరావు తెలిపారు. ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో మొదటి, ద్వితీయ స్థానాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారన్నారు. విద్యార్థులను చైర్మన్ ఐవీ రమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

శంభునిగూడెంలో సీమంతాలు, అన్నప్రాశనలు

వేంసూరు, సెప్టెంబర్ 26: బీరాపల్లి సెక్టార్ పరిధిలోని శంభునిగూడెం గ్రామపంచాయతీ రైతువేదికలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవానీ, సీడీపీవో కనకదుర్గా ఆధ్వర్యంలో గురువారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకునే ఆహార పదార్థాలు ప్రదర్శన, సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రసనలు నిర్వహించారు. ఎంపీడీవో రమాదేవి, మెడికల్ ఆఫీసర్ ఇందుప్రియాంక, బ్లాక్ కోఆర్డినేటర్ ప్రసాద్, వెటర్నరీ డాక్టర్ సఫియా, ఏఈ సాయికుమార్, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, చంద్రకళ, రజిత, శాలిని, నిర్మల,లక్ష్మి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

పెనుబల్లి, సెప్టెంబర్ 26: మండలంలోని వీఎం బంజర రాజసాయి మందిరంలో మండలంలోని దివ్యాంగులకు ఆర్టీసీ ఉద్యోగులు 50 శాతం రాయితీపై బస్‌పాస్‌లను గురువారం అందించారు. సత్తుపల్లి సీఐ ముత్తులింగం, వీఎం బంజర ఎస్సై వెంకటేష్ బస్‌పాస్ మేళాను ప్రారంభించారు. 160 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేశారు. ఆర్టీసీ ఆనంద్, సాంసంగ్, దివ్యాంగుల భవిత స్కూల్ టీచర్ కొండపల్లి మంజుల, ఉమారాణి, శ్యామలజ్యోతి, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

కూసుమంచి, సెప్టెంబర్ 26: మండలలోని చేగొమ్మ ఉన్న పాఠశాల విద్యార్థులకు ఖమ్మం నగరానికి చెందిన వైద్యులు చేగొమ్మ వాసి డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు గురువారం పుస్తకాలు, సామగ్రిని లయన్స్ క్లబ్ సభ్యుల ద్వారా అందజేశారు. బహుకరించారు. 10వ తరగతి సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తామని ప్రకటించారు. హెచ్ఎం రాధాకృష్ణ, ఖమ్మం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు, రీజనల్ చైర్మన్ డీసీపీ రావు, సెక్రటరీ శ్రీరాం, ట్రెజరర్ గోవిందరావు, క్లబ్ సభ్యులు, ఎంఈవో వీరాస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

మధిర, సెప్టెంబర్ 26: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తరపున ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య అన్నారు. గురువారం పట్టణంలో 'నోగంజా- నో డ్రగ్స్' ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కొండయ్య మాట్లాడుతూ కొంతమంది పిల్లలను మత్తు పదార్థాలకు అలవాటు చేసి వారి జీవితాలు నాశనం చేస్తున్నారన్నారు. నూరేళ్ల జీవితాన్ని గంజా, ఇతర మత్తు పదార్థాలతో 25 ఏళ్లకే ముగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, జోనల్ క్రీడల కమిటీ నిర్వహకులు, ఎంఈవో వై ప్రభాకర్‌రావు, వ్యాయమ ఉపాధ్యాయులు

ప్రకటనలకే పరిమితం కావొద్దు..

కారేపల్లి, సెప్టెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ప్రకటనలకు పరిమితం కావొద్దని, పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చర్లపల్లి సీపీఎం శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కే.నరేంద్ర, వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, కౌసల్య, నర్సింహారావు, వీరబాబు పాల్గొన్నారు.

ఏఈవోల సమస్యలు పరిష్కరించండి

సత్తుపల్లి, సెప్టెంబర్ 26: క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో సతమతమవుతున్నామని, తమ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాగమయికు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏఈవోలు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధి పట్టని ప్రభుత్వం

వైరాటౌన్, సెప్టెంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ల బదిలీలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. గురువారం వైరా గండగలపాడు గ్రామ మహాసభలు జరిగాయి. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకుడు వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. రాంబాబు మాట్లాడుతూ.. వైరా మున్సిపాలిటీ ఏర్పడి ఆరు సంవత్సరాలు పూర్తయితే ఇప్పటికి పన్నెండు మంది కమిషనర్లు మారారని, రాజకీయ జోక్యంతో కమిషనర్లు పనిచేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు.

మెగా రక్తదాన శిబిరం

వైరాటౌన్, సెప్టెంబర్ 26: గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ సంస్థ హెచ్‌జీ ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని సోమవరం గ్రామ సమీపంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 26: మండలంలోని మీనవోలు గ్రామం వద్ద గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనం వస్తున్న వ్యక్తికి గుర్తుతెలియని వాహనం తగిలి మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామం నుంచి మధిరకు వస్తున్న మధిర పట్టణంలోని వట్టి కొండవారి వీధికి చెందిన షేక్ షారూక్ (27)ను మీనవోలు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

వేంసూరు, సెప్టెంబర్ 26: మండలంలోని దిద్దుపూడి గ్రామపంచాయతీ పరిధి తుంగవారికాలనీకి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తుంగవారికాలనీకి చెందిన తుంగతుర్తి రామారావు గేదెల